గ్రూప్-3 పరీక్షాకేంద్రం కలెక్టర్ తనిఖీ

పూడూరు, నవంబ 18, ప్రభాతవార్త ; పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్-3 పరీక్షా కేంద్రాన్ని సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అకస్మా త్తుగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా నిర్వాహణ గదులు,వైద్య,తదితర సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రూప్-3 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి తదితరులు ఉన్నారు.

ఎన్కెపల్లి ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్-3 పరీక్షాకేంద్రాని పరిశీలిస్తున్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్

జాతీయ ఎస్టికమిషన్‌కు సేవాలాల్ సమితి వినతి

బొంరాస్‌పేట్,నవంబర్18,ప్రభాతవార్త ; లగచర్లలో సోమవారం ఎస్సీ,ఎస్టీ కమీషన్ సభ్యుల బృందం పర్యటించారు.ఈ పర్యటనలో లగచర్ల గ్రామంలో అధికారులపై దాడిజరిగిన సంఘటన నేపథ్యంలో మా గిరిజన ప్రజలను ఊసిగోల్పి రాజకీయ లబ్ధిపొందాలని చూసిన వారిపై చర్యలు తీసుకోవాలని,ఈ ప్రాంతంలో ఫార్మా లేదా ఇతర ఇండస్ట్రీయల్ పార్కును ఏర్పాటు చేయాలని సేవాలాల్ సేవసంఘం కొడంగల్ నియోజకవర్గం గిరిజన నాయకులు కమీషన్ సభ్యులకు వినతిపత్రంను అందించారు.వారు మాట్లాడుతూ ఈ నెల 11వ తేదిన లగచర్ల గ్రామంలో అధికారులపై దాడి జరిగిన సం ఘటన మా అందరిని కలిచివేసిందన్నారు. ఇందులో ఎక్కువ మంది గిరిజన ప్రజలు ఉన్నారని అన్నా రు. వీరందరు కూడా బయటి రాష్ట్రాలకు వలసలు వెళ్ళేవారన్నారు.సేవాలాల్ సేవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎస్టికమిషన్ సభ్యుడికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ఎంపిల అరెస్టుకు నిరసనగా ధర్నా

బొంరాస్‌పేట్, నవంబర్ 18,ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ ఎంపీలు డికే అరుణ, ఈటెల రాజేందర్,కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా లగచర్లలో జరిగిన సంఘటనపై రైతులను పరా మర్శించడానికి వెళ్తుంటే వారిని మొయినాబాద్ పోలీసులు అడ్డగించడం తో అందుకుగాను బొంరాస్ పేట్ మండలం తుంకిమెట్ల నేషనల్ హైవే పై మండల బిజేపి నాయకులు ధర్నాకు దిగడం జరిగింది. అనంతరం పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాబయ్య నాయుడు, మండల అధ్యక్షులు నర్సింలు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులపై దాడులు చేయడం మంచిది కాదన్నారు,సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ పేరుతో బలవంతంగా రైతుల భూ ములు లాక్కోవడం ఎదురు మాట్లాడితే వారిపై కేసులు పెట్టడం, బెదిరిం చడం నియంత పాలనకు నిదర్శనం అన్నారు. రైతుల ు వేధిస్తే కొడంగల్ లోనే తిరుగుబాటు మొదలవుతుందని, మాపై కేసులు, అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య మైన బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్, జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు నాగ్‌రావు, అసెంబ్లీ ఐటీ సోషల్ మీడియా కన్వీనర్ ముకుందు, మండల సీనియర్ నాయకులు మల్లేశం జగదీశ్ పాల్గొన్నారు.

సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఎమ్మెల్యేకు చెక్కును అందజేస్తున్న రంజితగిరి

షాద్‌నగర్, నవంబరు 18 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు తమ సంపా దనలో కొంత సామాజిక సేవ, అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించి నప్పుడే చరిత్రలో తమ పేరు చిరస్థాయిలో నిలిచిపోతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం కోసం పట్టణంలోని ఆద్య దంత వైద్యశాల యజమాని డాక్టర్ రంజిత గిరి దంపతులు ఐదు లక్షల రూపాయలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ సమాజంలో సంపదతో మంచిపేరు రాదని, తమ సంపాదనలో కొంత భాగం మంచి పనులు చేయడానికి వినియోగిస్తే వారితో పాటు వారి కుటుంబానికి కూడా మంచిపేరు వస్తుందన్నారు. కళాశాల భవన నిర్మాణం కోసం దాతలు ముందుకు రావడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. డాక్టర్ రంజిత గిరి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి సొంతంగా ముందడుగు వేయడం గొప్ప విషయమన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న ఈ మహాయజ్ఞంలో తాము భాగస్వాముములము కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు అగ్గనూరు విశ్వం, చెన్నయ్య, చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ ప్రకాశ్ గౌడ్, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాజగోపురం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది

షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, నవంబరు 18 ప్రభాతవార్త : వంద సంవత్సరాల చరిత్ర గల శ్రీ శివమారుతి దేవాలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలు ఎంతో గొప్పవారని, నూతనంగా నిర్మిస్తున్న దేవాలయ రాజగోపురం ఆధ్యాత్మిక చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం స్థానిక శివమారుతి దేవాలయంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రేటికల్ నందీశ్వర్‌ల ఆధ్వర్యంలో ఆలయ రాజగోపురం నిర్మాణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే ఒక లక్ష 11 వేల రూపాయలను ఆలయ అభివృద్ధికి విరాళంగా ప్రకటించారు. అదేవిధంగా బీఆర్ఎస్ యువనేత నందారం అశోక్ యాదవ్ ఐదు లక్షల 16 వేల రూపాయలను విరాళంగా ప్రకటించారు. ఆలయ ప్రాంగణంలో నిర్మించిన ఆంజనేయస్వామి దేవాలయానికి ఇప్ప టికే 9లక్షల రూపాయలు విరాళంగా అందజేసి తన ఆధ్యాత్మిక భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ రాజగోపురం నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఆలయ అభివృద్ధికి ఆలయ కమిటీ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయులు కుమారులు రూ.5 లక్షలు, ఆకుల వెంకటేశం గుప్త, అరుణ దంపతులు తమ కుమారుడురాఘవేందర్ గుప్త స్మారకార్థం రూ.13 లక్షల విలువైన రాజగోపుర ద్వారాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారు.

పూర్వజన్మ సుకృతం - నందారం అశోక్ యాదవ్

వంద సంవత్సరాల చరిత్ర గల అద్భుత దేవాలయం శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప దేవాలయం అని, అలాంటి దేవాలయ అభివృద్ధికి తనవంతు సహాయం చేయడం తన పూర్వజన్మ సుకృతమని బీఆర్ఎస్ యువనేత నందారం అశోక్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, కౌన్సిలర్ నందీశ్వర్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, మాజీ ఎంపీపీ ప్రకాష్ గౌడ్, వీరేశం, అగ్గనూరు బస్వం, ప్రవీణ్, అర్చకులు రవి శర్మ, పాల్గొన్నారు.

అభివృద్ధిలో అగ్రగామి చంచల్‌పేట

ఆయనే లేకుంటే ఈ అభివృద్ధి సాధ్యమా!

నవాబుపేట నవంబర్ 18 ప్రభాతవార్త: మండల పరిధిలోని చించల్‌పేటకు సముచిత స్థానం ఉం ది. ఈ గ్రామం 10 సంవత్సరాలకు పైగా వీఐ పీలతో నిత్యం కళకలలాడుతోంది. అభివృద్ధిలో మండలంలోనే అగ్రస్థానంలో నిలిచింది. చేవేళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య స్వగ్రామం కావడంతో అభివృద్ధిలో అగ్రభాగాన నిలిచింది. ఉన్న ఊరు కన్నతల్లిలాంటిది అని నమ్మిన ఆయన గ్రామంపై ఆయన మార్కు వేసుకున్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నిలిపారు. గ్రామం నుండి వికారాబాద్ నుండి చిలుకూరు వరకు ఉ న్న బీటీ రోడ్డు వరకు నిర్మాణంలో ఉన్న ఉన్న రోడ్డు మినహాయిస్తే మిగత అన్ని విధాల అభివృ ద్ధిని ఈ గ్రామం స్వంతం చేసుకుంది. ప్రతి వీధి లో సీసీ రోడ్ల నిర్మాణం చేశారు. రోడ్ల నాణ్యత కూడా ఇతర గ్రామాలతో పోల్చుకుంటే మెరుగైన నాణ్యత ప్రమాణాలు పాటించి సీసీ రోడ్ల నిర్మా ణం చేశారు. గ్రామంలో పూర్తిగా ఎర్రమట్టి నేల కావడంతో గతంలో పరిసరాలు ఎర్ర మట్టిదూ లీతో నిండి ఉండేది. నేడు సీసీ రోడ్ల నిర్మాణం తో ఈ ఇబ్బందికి విముక్తి కలిగింది. గ్రామంలో విద్యా వ్యవస్థ బలోపేతం కోసం అన్ని వసతుల తో ఉన్నత పాఠశాల భవనం నిర్మాణం చేయించా రు. గ్రామ పంచాయతీ భవనం, అంగన్‌వాడి భవనం, నిర్మాణావుతున్నాయి. ప్రస్తుతం ఇవి ని ర్మాణ దశలో ఉన్నాయి. గ్రామం నుండి అక్నా పూర్, నారేగూడ మీదుగా కౌకుంట్ల గేటు వరకు బీటీ రోడ్డు నిర్మాణం కొనసాగుతోంది. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే అక్నాపూర్, అత్తాపూర్, పులుమామిడి, నారేగూడ గ్రామాల రెవెన్యూ పరి ధిలో రోడ్డు పరిసర భూముల ధరలకు రెక్కలొచ్చే అవకాశం మెండుగా ఉంది. దీంతో పాటు మెరుగై నా రవాణ సౌకర్యం కూడా అందుబాటులోకి రానుంది. గ్రామం నుండి వికారాబాద్ లింకు రో డ్డు వరకు రోడ్డు నిర్మాణ దశలో ఉన్నందుకు రోడ్డు కొంత ఇబ్బంది కరంగానే ఉంది. పనులు త్వరగతిన పూర్తి చేయిస్తే ఈ రోడ్డుపై కూడా రాక పోకలు సజావుగా సాగనున్నాయి. దీంతో మెరుగై నా రవాణ సౌకర్యం గ్రామానికి ఏర్పడనుంది. గ్రామంలో గ్రామస్తులకు సమిష్టిగా ఉపయోగపడే ప్రతి అభివృద్ధి జరిగింది. ఎమ్మెల్యే యాదయ్య ప్రత్యేక శ్రద్ధతో చేస్తున్న అభివృద్ధిగా చెప్పవచ్చు. ఈ గ్రామానికీ మూసి నదితో ఎంత లాభం ఉన్న దో, అంతే నష్టం కూడా ఉంది. ఎందుకంటే ని త్యం సమీప రైల్వేస్టేషన్‌కు రాక పోకలు సాగించే వారికి తీవ్ర ఇబ్బందిగా మారిన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్సీ కొంపల్లి యాదవరెడ్డి తోడ్పాటుతో గ్రామ సమీపంలో మూసినదిపై 3.90 కోట్ల రూ పాయలతో వంతెన నిర్మాణం చేయించారు. ఆ యన ఈ గ్రామం నుండి చేవేళ్ళ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించకుంటే ఇప్పల్లో ఈ వంతెన నిర్మాణ సాధ్యమైయ్యేది కాదు.వంతెన నిర్మాణం పూర్తయినా రైల్వేస్టేషన్‌కు పూర్తి రవాణ సౌక ర్యం కాలేదు. రోడ్డు నిర్మాణానికి సరైనా స్థలం లేకపోవడమే ఇబ్బందిగా మారింది. స్టేషన్ వరకు రైల్వే సరిహద్దు భూమి నుండి రోడ్డు నిర్మాణం చేయాలి. అందుకు రైల్వే అధికారులు ససేమిరా అనడం, రైతులు ఎవ్వరు భూములు ఇవ్వడానికి ముందుకు రాకపోవడం లాంటి కారణాలతో పూ ర్తి స్థాయి రోడ్డు నిర్మాణం సాధ్యపడదు. అందుకో సం ప్రయత్నం కోనసాగుతోంది. ఈ వంతెన నిర్మాణానికు ముందు రాకపోకలు తీవ్ర ఇబ్బందికరంగా ఉండేవి. గ్రామస్తులతో పాటు ఆ యా గ్రామాల వారికీ రాకపోకలకు సహితం ఇ బ్బందిగా ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యే కాలె యాద య్య చొరవతో నేడు మూసినది మీదుగా రాకపోక లు సులభతరమైయ్యాయి

మూసియదిపై నిర్మించిన వంతెన

మినీట్యాంక్‌బండ్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కళ్లు చెదిరేలా అభివృద్ధి చేసి చూపిస్తాం

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, నవంబరు 18 ప్రభాతవార్త : గత పాలకులు తమ స్వార్థ రాజకీయా ల కోసం అభివృద్ధిని పూర్తిగా అడ్డుకున్నారని, కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, ఎలాంటి వివక్షకు తావులేకుండా ప్రజలకు సుస్థిరమైన పాలనను అందిస్తూ అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని జానమ్మపేట చెరువును అభివృద్ధిలో భాగంగా మినీ ట్యాంకుబండ్‌గా మార్చేందుకు రెండు కోట్ల రూపాయలతో చేపట్టబోయే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలకులు ఎవరైనా సరే అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయాలను పక్కనబెట్టి నిస్వార్థంగా అభివృద్ధి పనులు చేయాలన్నారు. కానీ గత పాలకులు స్థానిక నాయకులను ఇబ్బందిపెట్టే విధంగా అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుకట్ట వేశారన్నారు. షాద్‌నగర్ పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు జానమ్మపేట చెరువును మినీ ట్యాండ్ బండ్‌గా మార్చనున్నట్లు తెలిపారు. రెండు కోట్ల రూపాయలతో చెరు వుకట్టపై వాకర్స్ ట్రాక్‌తో పాటు, ప్లాట్‌ఫామ్, రేలింగ్ వంటి పనులు చేపట్ట నున్నట్లు తెలిపారు. చెరువు సుందరీకరణకు కావాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. స్థానిక 10వ వార్డు కౌన్సిలర్ శ్రావణి ఎంతోకాలంగా చెరువు సుందరీకరణకు ప్రయత్నాలు చేసినా గత పాలకులు ఆమెకు సహకరిం చలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య, సీనియర్ నాయకులు మహ్మద్ అలీఖాన్ బాబర్, ఇబ్రహీం, జమృద్‌ఖాన్, బస్వం, లింగారెడ్డిగూడ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గ్రూపు-3 పరీక్షలు

మేడ్చల్ జిల్లాలోని పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిది, నవంబరు 18, ప్రభాతవార్త

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూపు-3 పరీక్షలు ప్రశాంతంగ ముగిశాయి. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గ్రూపు-3 పరీక్షలు జరిగాయి. ఆదివారం,సోమవారం రెండు రోజుల పాటు ఆ పరీక్షలు కొనసాగాయి. సోమవారం మధ్యాహ్నంతో గ్రూపు-3పరీక్షలు ప్రశాంతంగ జరిగి ముగిశాయి. జిల్లా వ్యాప్తంగ 115పరీక్షా కేంద్రాలు ఏర్పాటు జరిగి పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. జిల్లా పరిధిలోని బోడుప్ప ల్‌లోని పరీక్షా కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సందర్శించి తనిఖీ చేశారు. జిల్లాలో గ్రూపు-3 పరీక్షలు ప్రశాంతంగ ముగిశాయి. జిల్లా వ్యాప్తంగ గ్రూపు-3 పరీక్షల కోసం పకడ్బంధీగ ఏర్పాట్లు చేసి నిర్వహించారు.

నత్తనడకన నేషనల్ హైవే పనులు

కొడంగల్ - చించోలి రహదారికి గ్రహణం

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జిల్లాలో జాతీయ రహదారి పనులు నత్తనడకన జరుగుతున్నాయి. ఏడాది గడుస్తున్నా పనుల్లో పెద్దగా పురోగతి కనిపించడం లేదు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తి కావాల్సి ఉన్నా 50 శాతం వరకు చేపట్టారని సమాచారం. తాండూరు నుంచి కొడంగల్ మార్గంలో మరీ మందకొడిగా సాగుతున్నాయి. ఇక్కడ కనీసం 30 శాతం కూడా పూర్తి కాలేవని అంటున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా బూత్‌పూర్ నుంచి కర్నాటక లోని చించోలి వరకు 150 కిలోమీటర్ల మేరకు జాతీయ రహదారిగా గుర్తించా రు. రూ.800 కోట్ల వ్యయంతో పనులు సాగుతున్నాయి. ఐదేండ్ల క్రితమే పనులు మంజూరు చేసినా 16 నెలల నుంచి ప్రారంభించారు. ఈ పనులు వేగమంతంగా పూర్తి చేయాలని కేంద్రమంత్రి నితీన్ గడ్కరీ అప్పట్లో ఆదేశిం చారు. మహబూబ్‌నగర్ నుంచి కోస్గి వరకు పనులు సజావుగా జరుగుతున్నా యి. మూడులైన్ల రోడ్డుతో పాటు పలుచోట్ల కల్వర్టులు పూర్తయ్యాయి. ఇదే మార్గంలో కొడంగల్ నుంచి తాండూరు వరకు ఫోర్‌లైన్ పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల గేట్ నుంచి తాండూరు మండలం కొత్లాపూర్ వరకు 42 కిలోమీటర్ల రహదారికి రూ.328 కోట్లు ఖర్చు చేస్తున్నారు. కొడంగల్, తాండూరులో బైపాస్ రోడ్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. పనులు పూర్తి చేసేందుకు రెండేళ్ల కాల పరిమితి ఉంటుంది. ఇప్పటి వరకు రోడ్డుకు ఒకవైపు పనులు చేపట్టి మరోవైపు వదిలిపెట్టారు. మార్గమధ్యలో పలుచోట్ల పనులను ప్రారంభించలేదు. నేషనల్ హైవే అథారిటీ అధికారులు ఒత్తిడి చేస్తే పనులు వేగవంతం కావచ్చు. కానీ ఈ పనులపై ఎందుకు పట్టించుకోవడం లేదనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఉత్తరాది రాష్ట్రానికి చెందిన సబ్ కాంట్రాక్టర్‌పై ఒత్తిడి చేసేందుకు అధికారులు సాహసం చేయడం లేదని విమర్శలు వస్తున్నాయి. నిర్ణీత గడువులో పనులు అనుకున్నంత మేరకు జరుగకుంటే నోటీసులు ఇచ్చి కాంట్రాక్టు రద్దు చేయ వచ్చు. ఈ రహదారిని అతుకుల బొంతలా చేపడుతూ కాంట్రాక్టు రద్దు కాకుండా తెలివిని ప్రదర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం నుంచి తాండూరు వరకు పనులు నాణ్యతాయుతంగా, వేగమంతంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత హైవే అథారిటీస్ అధికారులపై ఉంది.

మందకొడిగా సాగుతున్న హైవే పనులు

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు మృతి

ఆమనగల్లు, నవంబర్ 18, ప్రభాతవార్త; ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామ సమీపంలో సోమవారం సాయంత్రం గుర్తుతెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తు లు అక్కడికక్కడే దుర్మరణం పొందిన సంఘటన ఒకటి చోటుచేసుకుంది. స్థానికు లు తెలిపిన వివరాల ప్రకారం ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామ సమీపంలోని చెన్నకేశవ కాలనీకి చెందిన వరికుప్పల యాదగిరి (45) మర్ల యాదయ్య (42) షాద్నగర్ వెళ్లే రహదారి పై చుక్కాపూర్ గ్రామ సమీపంలోని ఫంక్షన్ హాల్ లో బంధువుల వేడుకకు హాజరు కావడానికి ఆమనగల్లు నుండి ద్విచక్ర వాహనంపై వెళ్ళుచుడగా , చింతలపల్లి సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో బైక్ పై ఉన్న ఇద్దరు వ్యక్తులు క్రిందపడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాలను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆమనగల్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. కాగా ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు చనిపోవడంతో కుటుంబ సభ్యులు బంధువుల ఆర్తనాదాలు, రోదనలు కలచివేశాయి.

బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిల నిధులు

వెంటనే విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్ ప్రజా సంఘాల డిమాండ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 18, ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లా వ్యాప్తంగ ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిల నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.బాలపీర్‌లు డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్ ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేసి నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు 19వేల మంది మొత్తం ఉన్నట్లు, గిరిజన పిల్లలు ఆరు వేల మంది ఉన్నట్లు మొత్తం 25వేల మంది పిల్లలు చదువుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగ 175కోట్ల రూపాయలు చెల్లించకుండ దళిత, గిరిజన విద్యార్థుల చదువులకు కోత పడే అవకాశం ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది నెలల పాటు చెల్లించలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ఈ బిల్లులు చెల్లించలేకపోవటంతో పేద విద్యార్థులు తమ చదువులు చదవలేకపోతున్నారని నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవటంతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం వారు పిల్లలకు భోజనం, వసతి కల్పించలేకపోతున్నట్లు వారు విమర్శించారు. ఈ స్కీం కింద చదువుతున్న విద్యార్థుల ఫీజులను తల్లిదండ్రులు చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న దోపిడీలపై ప్రత్యేక కమిటీ వేసి విచారణ చేపట్టాలని ప్రజా సంఘాలు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద డిమాండ్ చేశాయి. ప్రభుత్వం స్పందించకపోతే జిల్లా వ్యాప్తంగ పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం కార్యక్రమాలు రూపొందిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎస్ఎఫ్ఐ నాయకులు కరుణాకర్, నందీశ్వర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్ ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేసిన దృశ్యం

నేటి నుంచి జిల్లాలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు ప్రారంభం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 18, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంగ ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు-2024ను మంగళవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ వద్ద మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ కళాయాత్రను ప్రారంభిం చనున్నారు. ప్రభుత్వం నిర్వహిస్తుందున మేడ్చల్ జిల్లాలో ఈ నెల 19నుంచి డిసెంబరు 7వ తేదీ వరకు ప్రజాపాలన-ప్రజా విజయోత్స వ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగ కళాయాత్ర ద్వారా నిర్వహించనున్నారు. మంగళవారం ఉదయం 10.30గంటలకు జిల్లా కలెక్టర్ గౌతమ్ కళాయాత్ర వాహనాలను జెండా ఊపి ప్రారంభించనున్నారు. జిల్లా వ్యాప్తంగ సాంస్కృతిక కళాకారుల రెండు బృం దాలు ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు సాంస్కృతిక కళాకా రులు రోజు వారీగ పర్యటించి కళాజాత ద్వారా వివరించనున్నారు. ఒక్కో బృందం ప్రతి రోజు మూడు గ్రామాల్లో కళాయాత్ర కార్యక్రమాలను నిర్వహిం చనున్నారు. రెండు బృందాలు వేరువేరుగా జిల్లాలో ఆరు గ్రామాల్లో కళాయాత్ర ప్రజాపాలన-ప్రజావిజయోత్సవం-2024పై కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

మృతిచెందిన అటెండర్‌కు ప్రగాఢ సంతాపం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 18, ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న అటెండర్ శివకుమార్ (ఔట్‌సోర్సింగ్) రోడ్డు ప్రమాదంలో మృతిచెందటంతో ఆయన మృతిపట్ల కలెక్టరేట్‌లో పలువు రు అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో శివకుమార్ చిత్రపటం ఏర్పాటు చేసి డిఆర్ఓ హరిప్రియ, కలెక్టరేట్ ఎఒ రాంమోహన్, పలువురు ఉద్యోగులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించారు. అయితే శనివారం రోడ్డు (కారు) ప్రమాదంలో శివకుమార్ మృతిచెందినట్లు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరుకున్నారు. డిఆర్ఓ హరిప్రియ మాట్లాడుతూ శివకుమార్ విధి నిర్వాహణలో బాధ్యతగా విధులు నిర్వహించేవారని అన్నారు. శివకుమార్ కుటుంబ సభ్యుల

దైవచింతనతోనే మనిషికి ప్రశాంతత

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

ఎమ్మెల్యే కాలెయాదయ్య, మధుసూదన్‌రెడ్డిలను సన్మానిస్తున్న గ్రామస్థులు

షాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త : వేగవంతమైన జీవిత విధానంలో దైవచింతనతో మనిషికి ప్రశాంతత చేకూరుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డిలు అన్నారు. షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో నూతనంగా నిర్మించిన బీరప్ప స్వామి ఆలయాన్ని ఆలయ కమిటీ సభ్యులు సూద యాదయ్యతో కలిసి సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.... మనిషి జీవితంలో దైవచింతన ఒక భాగమన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, మాజీ సర్పంచులు మహమ్మద్ ఖాజమీయా పటేల్, రవీందర్‌నాయక్, నర్సింలు, మహేందర్‌గౌడ్, రాజుగౌడ్, మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, ఆశోక్, నాయకులు చేవెళ్ల స్వామి, వెంకటేశ్, కృష్ణ, సుభాష్‌రెడ్డి, సంజీవరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అత్తెల్లి శ్రీనివాస్‌రెడ్డి, బేగరి శేఖర్, వెంకట్‌రెడ్డి, సత్యం, నర్సింలు, కుమార్, ఆంజనేయులు, సత్తయ్య, కిశోర్‌నాయక్, శేఖర్, రవి, కృష్ణ, శంకర్, శ్రీరాములు, చంద్రారెడ్డి, బాలయ్య, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

మత్స్యకారుల అభ్యున్నతికి కృషి....

ఎమ్మెల్యే కాలె యాదయ్య, చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి

చెరువులో చేప పిల్లలు వదులుతున్న నాయకులు

షాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త : మత్స్యకారుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డిలు అన్నారు. సోమవారం షాబాద్ మండల పరిధిలోనిని షాబాద్ పహిల్వాన్ చెరువు, చందన్‌వెల్లి వద్ద చెరువులో స్థానిక నాయకులు, అధికారులతో కలిసి చేప పిల్లలను వదిలిపెట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. అందులోభాగంగానే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువుల్లో ప్రభుత్వం చేపలు పెంచేందుకు ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, మాజీ సర్పంచులు మహమ్మద్ ఖాజమీయా పటేల్, రవీందర్‌నాయక్, నర్సింలు, మహేందర్‌గౌడ్, రాజుగౌడ్, మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, ఆశోక్, నాయకులు చేవెళ్ల స్వామి, వెంకటేశ్, కృష్ణ, సుభాష్‌రెడ్డి, సంజీవరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అత్తెల్లి శ్రీనివాస్‌రెడ్డి, బేగరి శేఖర్, వెంకట్‌రెడ్డి, సత్యం, నర్సింలు, కుమార్, ఆంజనేయులు, సత్తయ్య, కిశోర్‌నాయక్, శేఖర్, రవి,కృష్ణ, శంకర్, శ్రీరాములు, చంద్రారెడ్డి, బాలయ్య, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

మహిళా పోలీస్ మమకారం

పసికందును ఆడించిన కానిస్టేబుల్ .. వెల్లువెత్తిన ప్రశంసలు

పరీక్ష కేంద్రం ముందు విధులు నిర్వహిస్తూ బాబును ఆడిస్తున్న కానిస్టేబుల్ నర్సమ్మ

తాండూరు, నవంబరు 18, ప్రభాతవార్త : గ్రూప్-3 పరీక్ష రాసేందుకు వచ్చిన బాలింతకు పరీక్ష కేంద్రం వద్ద విదుల్లో ఉన్న ఓ మహిళా కానిస్టేబుల్ సహాయం అందించి శభాష్ అనిపించుకుంది. తల్లి పరీక్ష రాసేందుకు కేంద్రంలోకి వెళ్లగా ఆరునెలల పసికందును అక్కున చేర్చుకొని తల్లి పరీక్ష రాసి వచ్చేంత వరకు ఆలనా.. పాలనా చూసుకుంటూ మమకారాన్ని చాటుకుంది. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబందించిన వివరాలు.. హైదరాబాద్‌లోని శేర్‌లింగంపల్లికి చెందిన కృష్ణవేణి గ్రూప్-3 పరీక్ష రాస్తుంది. ఆమెకు 6నెలల బాబు ఉన్నాడు. సోమవారం పరీక్ష రాసేందుకు తాండూరు పట్టణంలోని సింధూ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రానికి బబుతో కలిసి వచ్చింది. పరీక్ష కేంద్రంలోకి బాబుకు అనుమతి లేకపోవడంతో కేంద్రం వద్ద విధుల్లో ఉన్న బషీరాబాద్ పోలీస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ నర్సమ్మ బాబును తీసుకుంది. తన విధులు నిర్వహిస్తూనే.. తల్లి పరీక్ష రాసి వచ్చేంత వరకు బాబును జాగ్రత్తగా ఎడవకుండా ఆడించింది. పరీక్ష కేంద్రంను తనిఖీ చేసేందకు వచ్చిన సబ్‌కలెక్టర్ గమనించి ఆమెను అభినందించారు. కానిస్టేబుల్ నర్సిమ్మ చేసిన సేవకు తోటి సిబ్బందితో పాటు పలువురు శభాష్ అంటూ అభినందించారు.

కులగణనను పరిశీలించిన అదనపు కలెక్టర్

ఘట్‌కేసర్, నవంబర్ 18, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న సమగ్ర కులగణన కార్యక్రమాన్ని సోమవారం మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్త పరిశీలించారు. ఆయా వార్డుల్లో నిర్వహిస్తున్న కులగణను ఏసీ పరిశీలించి ఎనుమ్యురేటర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంబంధించి సేకరిస్తున్న వివరాలను పూర్తిగా నమోదు చేయాలని నామమాత్రం సర్వే చేస్తే చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. సర్వేలో ఫారంలో అడిగిన వివరాలను ప్రజల నుంచి సక్రమంగా సేకరించి పొందుపరచాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్‌తో అదనపు కలెక్టర్ మాట్లాడి సర్వేకు సహకరించి పూర్తయ్యేలా చొరవ చూపాలని సూచించారు.

ప్రతి కుటుంబం సమగ్ర సమాచారాన్ని సేకరించాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

సంగారెడ్డి బ్యూరో, నవంబరు 18 ప్రభాతవార్త: సర్వేలో ప్రతి కుటుంబం సమగ్ర సమాచారాన్ని సేకరించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం మెదక్ పట్టణం 1వ వార్డులోని క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమగ్ర సర్వేలో కుటుంబ సభ్యుల వివ రాలు నమోదు చేసుకోవడం జరిగింది. సమగ్ర కుటుంబ సర్వేకు సం బంధించి కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజల సహకారంతో సమగ్ర కుటుంబ సర్వే ప్రశాంతంగా కొనసాగుతుందని, నిన్నటి వరకు 62.93 శాతం సమగ్ర కుటుంబ సర్వే నమోదయిందని, 1,37,673 కుటుంబాల సమగ్ర సమాచారాన్ని సేకరించామని, ఎటు వంటి పొరపాట్లు తావులేకుండా పక్కాగా ప్రతి కుటుంబం సమాచా రాన్ని సేకరించిన సమాచార ఫారంలను గోప్యంగా ఉంచాలని సిబ్బం దికి సూచించారు.

పాఠశాల మూసివేతకు కారకులెవరు..?

డిప్యూటేషన్ పై వెళ్లిన ఉపాధ్యాయులు

బిల్డింగ్ నిర్మాణ కాంట్రాక్టర్ నిర్లక్ష్యమంటున్న స్థానికులు

గత్యంతరం లేక ప్రైవేట్ పాఠశాలలో చేరిన విద్యార్థులు

మాడ్గుల, నవంబరు 18, ప్రభాతవార్త : రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యమిస్తూ అమ్మ ఆదర్శ పాఠశాలలు అంటూ ప్రత్యేక నిధులు కేటాయిస్తూ వసతులతో కూడిన పాఠశాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించినప్పటికీ మాడ్గుల మండలంలో మాత్రం ఉన్న పాఠశాలలో మూతపడడం పట్లపలు విమర్శలకు తావిస్తుంది .ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తున్నామని పెద్ద పెద్ద ప్రకటనలు ఇస్తూ ప్రచారం చేస్తున్న పైన పటారం లోన లొటారం అన్నచందంగా మారింది.విద్యాభివృద్ధికి బడ్జెట్లో అధిక నిధులు కేటా యిస్తున్నామని చెబుతున్న అవి క్షేత్రస్థాయిలో ఆచరణకు నోచుకోవడం యిమర్శలున్నాయి.ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఎంతోమంది పేద విద్యార్థులు ప్రభుత్వ విద్యను కోల్పోయి అష్ట కష్టాలుపడుతూ ప్రైవేటు పాఠశాలలో చేరవలసిన దుస్థితి నెల కొన్నది. ఎందుకో ఏమో గాని ప్రభుత్వాలు ఏవి మారిన ఏ ప్రభుత్వం వచ్చిన ప్రభుత్వ పాఠశాలలపై నిర్లక్ష్యం వివరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. మాడ్గుల మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల భవనం లేని కారణంగా మూతబడింది.ప్రభుత్వ అధికారుల అలసత్వమో లేదా బిల్డింగ్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యమో కానీ దశాబ్దాల కాలంగా కొనసాగిన పాఠశాల భవనం లేక మూత పడిందని. దీనితో ఎక్కడికి పోవాలో తెలియక విద్యార్థులు రావడం మానేశారు.దీనితో పాఠశాల మూతపడిన దుస్థితి నెలకొన్నది. మన ఊరు మనబడి భాగంగా పాఠశాలకు నూతన భవనం మంజూరు అయింది. 2023 24 ఆర్థిక విద్యా సంవత్సరంలో మంజూరు కాగా ఉన్న పాత భవనాన్ని పూర్తిగా కూల్చివేశారు. దీంతో పాఠశాల కొనసాగడానికి ఇబ్బంది తలెత్తింది.

..ప్రత్యాన్యాయం వెతకనివిద్యాధికారులు

మూతపడిన మాడ్గుల ప్రభుత్వ పాఠశాల

గతవిద్యా సంవత్సరంలో పాఠశాలను కూల్చాలని నిర్ణయించిన ప్పటికీ నూతన భవనం పూర్తి కాకపోవడంతో విద్యార్థులను వేరొక చోటకి మార్చి పాఠశాల నడిపించాలని విద్యా అధికారులకు ముందు చూపు లేకపోవడంతో పాఠశాల మూతపడిందని గ్రామస్తులు అంటున్నారు. నూతన భవనం పూర్తి కాకపోవడంతో ప్రత్యామ్నాయం వెతకడంలో అధికారులు విఫలమయ్యారని చెప్పొచ్చు.

ఉపాధ్యాయుల డిప్యూటీషన్ పంపించిన పై గ్రామస్తుల అగ్రహం

బ్రాహ్మణపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉన్నప్పటికి లక్షల రూపాయలు వేచించి నూతన భవనం నిర్మిస్తున్నప్పుడు ప్రత్యాన్యం ఎతకకుండాఇక్కడున్న ఉపాధ్యాయులని డిప్యూటేషన్ పై పంపించడం పట్ల బ్రాహ్మణపల్లి గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రవేట్ భవనాలలో పాఠశాలను ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు తిరిగి రప్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా సామూహికంగా సత్యనారాయణస్వామి వ్రతాలు

కార్తీకమాసం సోమవారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు

శామీర్‌పేట, నవంబరు 18, ప్రభాతవార్త : అలియాబాద్ చౌరస్తా సమీపంలోని శ్రీరమాసహిత సత్యనారాయణస్వామి ఆలయంలో కార్తీకమాస సోమవారంను పురస్కరించుకుని సామూహిక సత్యనారాయణస్వామి వ్రతమహోత్సవ కార్యక్రమం కన్నుకల పండుగా జరిగింది. సోమవారం శామీర్‌పేట మండలం అలియాబాద్ చౌరస్తా సమీపంలో ఉన్న శ్రీసత్యనారాయణస్వామి ఆలయంలో కార్తీకమాసం సోమవారంను పురస్కరించుకుని ఆలయ వ్యవస్థాపకులు పల్లెజ్యోతి-రాములుగౌడ్‌లఆధ్వర్యంలో సామూహిక శ్రీసత్య నారాయణస్వామి వ్రతాలు జరిగాయి. సుమారు 30నుంచి 35మంది దంపతులు పాల్గొని సామూహికంగ సత్యనారాయణస్వామివ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగ పలువురు దంపతులు, భక్తులు శ్రీసత్యనారాయణస్వామిని దర్శించు కున్నారు. దీనికి ముందుగా శ్రీసత్యనారాయణస్వామి సామూహిక వ్రతమహోత్సవ కార్యక్రమంలో దంపతులు, భక్తులు పాల్గొన్నారు.ఆ తరువాత తీర్థప్రసాదం, అన్నప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పల్లె జ్యోతి-రాములుగౌడ్, ఆలయ అర్చకులు

ఆలయంలో జరిగిన సామూహికంగ సత్యనారాయణస్వామివ్రతాలు

తిరుమల మనోహర ఆచార్య, అర్చక సిబ్బంది, నిర్వాహకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపి సమక్షంలో బీజాపూర్ రోడ్డు పనులు ప్రారంభం

వేగంగా పనులు పూర్తిచేయాలని అధికారులకు చేవెళ్ల ఎంపీ ఆదేశం

మొయినాబాద్, నవంబర్ 18, ప్రభాతవార్త : చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీజాపూర్ రహదారి యొక్క మ్యాప్ పవర్ ప్రజెంటేషన్‌చేసిన వివరించిన ఆర్‌ఆండ్.బి జాతీయరహదారి అధికారులు,సోమవారంహైద్రాబాద్‌లోని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నివాసంలో ఆర్ ఆండ్.బి మరియు జాతీయ రహదారి అధికారులు ఆయన వివాసంలో కలిసి అప్పాజెంక్షన్ నుండి, మన్నెగూడ వరకు పెండింగ్‌లో ఉన్న బీజాపూర్ జాతీయ ఫోర్‌లైన్ రహదారి యొక్క నమూన పథమును పవర్ ప్రజెంటేషన్ చేసి చూపించారు, ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అప్పా, నుండి మన్నెగూడ రోడ్డు మ్యాప్ చాల బాగుందని, వెంటనే పనులను తిరిగి ప్రారంబించాలని ఆదేశించారు, అందుకు అధికారులు ఒక్క వారంలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు, ప్రయాణికులకు, మార్కెట్‌లకు నిత్యం ప్రయాణించే రైతులకు రోడ్డుపనులతో ఎలాంటి ఇబ్బందులు,ఎదురుకాకుండా ప్రత్యామ్నాయం మొదట చేసి గ్రామా లకు వెల్లే దారుల ముందు పనులను ప్రారంభించాలని కొరారు, ఎక్కడి కక్కడ రోడ్లను త్రొవ్వి వదిలితే రహదారి నుండి గ్రామాలకు వెల్లేరైతులకు,ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతాయని, ఏ గ్రామానికి వెల్లే దారి ముందు రహదారి పనులు మొదలు పెట్టక ముందే, పక్కనే ప్రత్యామ్నాయంకలిపించి పనులను చేయాలని, ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు రాకుడదని అదేశించారు పనులు కూడత్వరిత గతిన పూర్తిచేయాలని అదికారులకు తెలిపారు, ఈ కారా య్యక్రమంలో చేవెళ్ల అసేంబ్లి బిజేపి ఇన్‌చార్జ్, మాజి ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, దిశ అభివృద్ధి కమిటి సభ్యులు చన్‌వెలీల్లి ప్రభాకర్ రెడ్డి చేవెళ్ల మాజి ఎంపీపీ రమణ రెడ్డి, మొయినాబాద్ మండల బిజెపి అధ్యక్షులు మామిడి మధుసుదన్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షుడు బంటు జ్ఞానేశ్వర్, జిల్లా ఉపాధ్యాక్షుడు వెంకట్ రెడ్డి, ఎర్రవల్లి మాజి సర్పంచ్ మాణికిరెడ్డి, వైభవ్‌శాబాద్‌మండల అధ్యక్షుడు కిరణ్‌లు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్

..బాధితులకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ

శామీర్‌పేట, నవంబరు 18, ప్రభాతవార్త : పేదలను ఆరోగ్య పరంగ సిఎం రిలీఫ్‌ఫండ్ ఆర్థిక సహాయం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. సోమ వారం ఉదయం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్ గ్రామానికి చెందిన నాలిక జయ ఆరోగ్య పరీక్షలు,చికిత్సల కోసం రాష్ట్ర ప్రభుత్వం సిఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా 60వేలరూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపి బాధిత కుటుంబ సభ్యులకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును ఆయన అందజేశాఉ. ఈ సందర్భంగ టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని, పేదలను ఆర్థికంగ ఆదుకుంటుందని అన్నారు. అభాగ్యులకు అపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి అని అన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన నేత సిఎం రేవంత్‌రెడ్డి అని ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం ద్వారా సిఎం రిలీఫ్‌ఫండ్ బాధితురాలుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం 60వేల రూపాయలు మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుకు ఆయన దన్యవాదాలు తెలిపారు. ఈ

సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్,పాల్గొన్న ఎఎంసి చైర్మన్ నర్సింలుయా దవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి

కార్యక్రమంలో మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, తూంకుంట మున్సిపల్‌కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, అద్రాస్ పల్లిమాజీ సర్పంచుయాదగిరి, మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వి. మురళీగౌడ్, మున్సిపల్‌పార్టీ ఓబిసి చైర్మన్ పి.లక్ష్మినారాయణ(నాని), మున్సిపల్ కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు పి.ధర్మారెడ్డి, వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు నాలిక మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు వినియోగించాలి

సంగారెడ్డి ఆదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సంగారెడ్డి బ్యూరో నవంబరు 18,ప్రభాతవార్త:

ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు వినియోగించాలని, మరుగుదొడ్ల వినియోగంమహిళల ఆత్మగౌరవానికి ప్రతీకఅని ఆదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం 2024 సందర్భంగా మరుగుదొడ్డి మన ఆత్మ గౌర వం అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మరుగుదొడ్డి మన ఆత్మగౌరవం అనే కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈనెల 19 నుండి వచ్చే నెల 10వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాలను ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలుగా మార్చడానికి అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో పాఠశా లల్లో ఇతర విద్యా సంస్థల్లో మహిళా స్వయం సహా యక సంఘాలతో అవగాహన సదస్సులు నిర్వ హించి మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.గ్రామా ల్లో మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించి వారికి నూతన మరుగుదొడ్లు మంజూరు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాలను ఓడిఎఫ్ ప్లస్

గ్రామంలో చేసుకోవాలన్నారు. గ్రామాలు పట్ట ణాలలో ప్రజా శౌచాలయాలు అవసరమైన చోట నూతనంగా నిర్మించాలన్నారు. ఆయా గ్రామాలు పట్టణాలలోని ప్రజా శౌచాలయాలు, సామూహిక మరుగుదొడ్లను సుందరీకరించాలని, సుందరీకరిం చిన వాటికి జిల్లా, మండలస్థాయిలో బహుమతులు అందజేస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. కార్య క్రమంలో డిఆర్డిఓ జ్యోతి, జెడ్పి సీఈవో జానకి రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు చేయడం తగదు

దోమ.నవంబర్ 18 ప్రభాతవార్త.లగచర్ల పరిసర ప్రాంతాలలో రైతులకు గిరిజనులకు జరుగుతున్న ఆపదలను తెలుసుకునేందుకు వెళ్ళుతున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం తగదని దోమ మండల గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు సునిల్‌నాయక్ అన్నారు. సోమవారం నాడు లగచర్ల గ్రామము పరిసర ప్రాంత రైతులతో మాట్లాడేందకు వెళ్ళుతున్న సునిల్‌నాయక్‌ను పోలిసులు అక్రమంగా అరెస్టు చేసి దోమ పోలిస్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూ అల్లర్లు జరిగిన సంఘటనపై ప్రజలతో ప్రశాంతగా వివరాలు తెలుసుకుందామని వెళ్ళితే పోలిసులు ఇంటిదగ్గరనే అరెస్టు చేయడం జరిగిందని అన్నారు.రైతులను,గిరిజనులను, ప్రజాప్రతినిదులను దౌర్జన్యంగా అరెస్టులు చేస్తె కాంగ్రెస్ ప్రభుత్వానికి తిరుగుబాటుతప్పదని హెచ్చరించారు.కాంగ్రెస్‌పార్టీని గెలిపించేందుకు దుద్యాల మండలములోని పరిసర ప్రాంత ప్రజలు తీవ్రంగా కష్టపడినారని,అలాంటి ప్రజలకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చెంపచెల్లుమనిపించేలా చేశారని విమర్శించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరితోనైనా మాట్లాడవచ్చని కనీసం మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన పేరుతో రాష్ట్రంలో రాక్షసపాలన చేస్తున్నారని ప్రజాఉద్యమ నాయకులను ఎక్కడికి అక్కడ గృహనిర్బందనము చేయడము సరికాదని అన్నారు.కోడంగల్‌లో రేవంత్‌రెడ్డికి ఓటువేసిన తప్పుకు గిరిజనులకు మంచిబుద్ధి చెప్పుతున్నారని సునిల్‌నాయక్ అన్నారు.లగచర్ల గ్రామ సరిసర ప్రాంతరైతులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

గొర్రెలు పెంపకంపై అవగాహన సదస్సు

అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

బొంరాస్‌పేట్, నవంబరు 18,ప్రభాతవార్త : బొంరాస్ పేట్ మండలం తుంకి మెట్ల గ్రామం రైతు వేదికలో వాసన్ సంస్థ ఆధ్వర్యంలో గొర్రె పొట్టేలు పెంపకం మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమ మానికి బొంరాస్ పేట్ మండలం ండి వెటర్నరీ డాక్టర్, దావుల్తాబాద్ డాక్టర్ నాగ లక్ష్మి హాజరు అయ్యి పొట్లి పిల్లలు పెంచే వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే ఏ సమయం లో ఎటువంటి రోగాలు వస్తాయి అవి రాకుండా తీసుకవాల్సిన టీకాలు గురించి వివరించా రు. అలాగే ఎటువంటి దాణా తినడం వల్ల ఆరోగ్యంగా బరువు పెరుగుతాయి వంటి విషయాల మీద రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దోమ, బొమ్రాస్పెట్, దౌల్తాబాద్ రైతులు, వాసన్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నాం

డిఆర్‌డిఎ చేవెళ్ల ఎపిఎం శోభ రాణి వెల్లడి

చేవెళ్ల మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య భవనంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌డిఎ చేవెళ్ల ఎపిఎం శోభ రాణి

చేవెళ్ల నవంబర్ 18,ప్రభాతవార్త :ప్రభుత్వం మహిళలకు వడ్డీలేని రుణాలను అందిస్తున్నామని చేవెళ్ల డిఆర్‌డిఎ ఎపిఎం శోబ రాణి వెల్లడించారు.సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య భవనంలో ప్రత్యేక సమావేవం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్‌డిఎ చేవెళ్ల ఎపిఎం శోభ రాణి మాట్లాడుతూ సంఘంలోలేని సభ్యులను సంఘంలో చేర్చుకోవాలన్నారు. రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించాలన్నారు. వ్యాపారాలు చేసుకునేందుకు సంఘం తరుపున రుణాలను అందిస్తామని, మహిళలు వ్యాపార రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు నాటు కోళ్ల వ్యాపారం చేసేందుకు ముందుకు రావాలన్నారు. మహిళ సంఘంలోని సభ్యులు ఉమ్మడిగా క్యాంటీన్‌లను ఏర్పాటు చేసుకునేందుకు చోరవచూపాలన్నారు. వడ్డీలేని రుణాలతో మహిళలు మరింతగా అర్థికంగా వృద్ధి చేందాలన్నారు. ఈ కార్యక్రమంలో మహళ సమాఖ్య అధ్యక్షురాలు పుష్పలత మహిళ సంఘాలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామికి భక్తితో అభిషేకం

ఘట్‌కేసర్, నవంబర్ 18, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీభవానీ సమేత శ్రీరామలింగేశ్వరస్వామికి కార్తీకమాసంలో ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. ప్రతి సోమవారం ఇక్కడ భక్తులు అర్చకుల మంత్రోచ్చారణాల మధ్య అభిషేకాలు, బిల్వార్చన పూజలు చేస్తున్నారు. 3వ సోమవారం సందర్భంగా భవాని రామలింగేశ్వరస్వామిరి అభిషేకానంతరం బిల్వార్చన చేశారు. ఈకార్యక్రమంలో బ్రహ్మశ్రీ గుడిపల్లి కుమారశర్మ, సామల అమర్, భవాని, సామల నవీన్, బాలమణి, రాకేశ్, యెముకె పెంటాజీ, రోహిణి, రాగిణి, కందారి నర్సింహ్మ, సౌజన్య, తుదుగని శ్రీనివాస్, సారికా, ఆముదా సాయిప్రసన్న, బాయరు రూప తదితరులు పాల్గొన్నారు.

గోమాతను రక్షించేందుకు అందరూ సహకరించాలి

ఘట్‌కేసర్, నవంబర్ 18, ప్రభాతవార్త: గోమాత సంరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. చౌదరిగూడ మక్తాలో మార్వాడి సేవాసమితి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయిమాత మందిరం ప్రారంభోత్సవం నిర్వహించారు. ఎంపీ ఈటల ముఖ్యఅతిథిగా విచ్చేసి మార్వాడి కమ్యూనిటీహాలులో జరిగిన గోశాల పూజా కార్యక్రమం, ఆయిమాత మందిర ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. 4 ఎకరాల్లో కోట్లాది రుపాయలు ఖర్చు చేసి గోమాత వైద

ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

కేశంపేట, నవంబర్ 18 ప్రభాత వార్త : కేశంపేట మండల పరిధిలోని పోమాలపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు కేశంపేట మల్లేష్(26) లేమామిడి గ్రామ సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్ళాడు. గాయపడిన మల్లేష్ ను చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగి మూడు రోజులైనా మల్లేష్ కోలుకోలేదని, అతని ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారని కుటుంబ సభ్యులు తెలిపారు. మల్లేష్ కు బ్రెయిన్ సర్జరీ చేయాలని వైద్యులు సూచించినట్లు తెలిసింది. కాగా, మల్లేష్ వాళ్ళది నిరుపేద కావడంతో కనీసం మందులు కుడా కొనలేని పరిస్థితిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెక్కడితే కానీ డొక్కాడని మల్లేష్ కుటుంబానికి ఇంత పెద్ద ఆపద రావడంతో భార్య కన్నీరు మిన్నీరుగా విలపిస్తుంది. తన భర్తను కాపాడాలని వేడుకొంటుంది. విచిత్రం ఏమిటంటే 5 రోజుల కింద మల్లేష్ భార్య ప్రసవించింది. ఆమెకు పండంటి ఆడకూతురుకు జన్మనిచ్చింది. ఈ సమయంలో భర్త ఆసుపత్రిలో ఉండటం పట్ల ఆవేదనకు లోనవుతుంది. అదే విధంగా మల్లేష్ అమ్మ నాన్నలు కూడా మల్లేష్ చిన్నగా ఉన్నపుడే చనిపోయారు దయార్థ హృదయులు, దాతలు ముందుకు వచ్చి మల్లేష్ చికిత్సకు, మందులకు సహాయం చేయాలని వేడుకొంటుంది. సహాయం చేయాలనుకున్న దాతలు ఫోన్ పే గూగుల్ పే ఈ నెంబర్ కు 9666615523 సహాయం చేయాలని కోరుతున్నారు.

మండల కేంద్రంలో మహిళా శక్తి వారోత్సవాలు

కేశంపేట నవంబర్ 18 ప్రభాతవార్త

కేశంపేట మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సోమవారం ఇందిరా మహిళా శక్తి వారోత్సవాలు నిర్వహించినట్లు ఏపీఎం భగవంతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మహిళా సంఘాల సిబ్బందికి పలు రకాల సూచనలు చేశారు. సంఘంలో లేని వారిని గుర్తించి సంఘంలో చేర్పించుట. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలు. ప్రమాద భీమా పతకం. రుణ భీమా పతకం. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థి/ విద్యార్థిని లకు స్కూల్ యూనిఫామ్‌ల తయారీ. అమ్మ ఆదర్శ పాఠశాలలకు చైర్మన్ ల ఏర్పాటు. ద్వాక్రా బజార్‌ల ఏర్పాటు. ఎంటర్ ప్రైజెస్ యూనిట్స్ ఏర్పాటు. బ్యాంక్ లింకేజీ రుణాలు. వడ్డీ లేని రుణాలు జిల్లా సమాఖ్య భవనాల నిర్మా ణం. పలు అంశాలపై అయినా సిబ్బందికి సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో రైతు ఉత్పత్తి దారుల కంపెనీ సీఈవో లక్ష్మణ్, కేశం పేట మండలం మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య లక్ష్మి, కార్య దర్శి సుగుణమ్మ, కోశాధికారి గీత, సీబీఓ, ఆడిటర్ యాదగిరి, సీసీలు రామచంద్రయ్య, నర్సింహా, తిరుపతమ్మ, మల్లేష్, మరియు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఔదార్యం

ప్రభుత్వ కళాశాల నిర్మాణానికి రూ.5లక్షల విరాళం



ఎమ్మెల్యేకు విరాళం అందజేస్తున్న మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్

నందిగామ నవంబర్ 18 ప్రభాత వార్త రాజకీయాలలో చురుకైన నేతగా గుర్తింపు పొం దిన ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్ సామాజిక సేవలో సైతం సేవాగుణాన్ని చాటుకుంటూ లీడర్ అనిపించుకున్నారు. షాద్నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు రూ.5 లక్షలు విరాళంగా అందజేశారు. నిరుపేద విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది, వారి భవిష్యత్తుకు దశ దిశ నిర్దేశం చేసే సరస్వతీ నిలయమైన ప్రభుత్వ కళాశాలలో అన్ని మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దడాన్ని స్వాగతిస్తూ శివశంకర్ గౌడ్ భారీ విరాళం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకోవడం పట్ల హ్యాట్సాఫ్ శివ అంటూ జనం ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమారస్వామి గౌడ్ తదితరులు ఉన్నారు.

108 కలశాలతో శివలింగానికి మహా జలాభిషేకం

కౌడిపల్లి, నవంబరు 19 ప్రభాతవార్త : కౌడిపల్లి మేజర్ పంచాయతీకి చెందిన శేరితండా లోగల ఆదిలక్ష్మి ఆశ్రమ ఆరవ వార్షికోత్సవ ఉత్స వాల్లో భాగంగా ఆశ్రమనివాసి శరణు గురు మహారాజు ఆధ్వర్యంలో కార్తిక మాసం పురస్కరించుకుని సోమవారం శివలింగానికి శ్రీఅభయ రామాలయం అర్చ కులు ఫణింద్రశర్మ చేతుల మీదుగా ఉదయం 108 కలశాలకు మేదమంత్రా లతో మహాసంకల్ప కలశారాధన, రుద్రాభిషేకం, గంగహారతితో ఘనంగా మహా జాల భిషేకం నిర్వహించారు. ముందుగా కౌడిపల్లి లోని శ్రీ అభయ రామాలయంనుండి ఆశ్రమానికి మహిళలతో 108 నూతన కలశాలతో శివ నామస్మరణ చేసుకుంటు పాదయాత్రతో శేరితండా వరకు భారీ ర్యాలీగా తరలి వెళ్లడంతో కౌడిపల్లిలో పెద్ద పండుగ వాతావారణం ఏర్పడింది. ఈ ఉత్సవాల్లో గిరి పుత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని కలశాలతో పవిత్ర గంగ జమున సరస్వతి, నర్మద, సరియు, గండకి తదితర మహా జీవనది జలాలను శివలింగానికి మహా జలాభిషేకం చేయడానికి 108 కలశాలతో ర్యాలీలో వెళ్లడం ద్వారా శేరి తండాలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రతి ఒక్కరూ శివ నామ స్మరణతో శివలింగాలకు పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివభక్తులు ప్రతాప్‌రెడ్డి, రమదేవి దంపతులు, రాందాసుపల్లి మాణిక్య శ్రీనివాస్ యాదవ్, ఒబలాషి రూప లింగంగౌడు, జగన్, డా. సత్యం, సంధ్యగల క్రిష్ణ, కౌడిపల్లి గ్రామానికి చెందిన పలువురు వ్యాపరస్థుల కుటుంబీకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక మాస వన భోజనాలు

సిద్దిపేట అర్బన్, నవంబరు 18, ప్రభాతవార్త: సిద్దిపేట అర్బన్ గ్రామా ల్లో విద్యారణ్య అవాస విద్యాలయంలో సోమవారం కార్తీకమాస వన భోజ నాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అవాస విద్యాలయ ప్రభంధ కారణి సభ్యులు, కమిటీ సభ్యులు, విద్యార్థులు, ఆచార్యులు, మాతాజీలు కలిసి ఉసిరిచెట్ల కింద భోజనాలు చేశారు. పాఠశాల అధ్యక్షులు కొమురవెల్లి శేఖరం, జిల్లా కార్యదర్శి సాంబశివరావు, ఉపాధ్యక్షులు బత్తుల నారాయణ, జిల్లా సహ కార్యదర్శి వీరారెడ్డి, పాఠశాల సహ కార్యదర్శి లింగమూర్తి, లయన్స్‌క్లబ్ జోషి, ప్రధానచర్యులు, అచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్స్యకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

హుస్నాబాద్ టౌన్, నవంబరు 18, ప్రభాతవార్త : ఈనెల 21వ తేదీన ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలో మత్స్య కారులందరూ పార్టీలకు అతీతంగా సంఘం గ్రామాల అధ్యక్షులు, కమిటీ సభ్యులను కలుపుకుని కుంకుమ పసుపు జెండా పండగను ఘనంగా నిర్వ హించాలని ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు పెన్న బోయిన శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ కార్యక్రమానికి పార్టీలకు ఎలాంటి సంబందం లేదని కుల బాందవులు అంతా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు.

విద్యార్థుల స్వయంపరిపాలన దినోత్సవం

దోమ. నవంబరు 18 ప్రభాతవార్త. మండల పరిదిలోని అయినాపూర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారంనాడు బాలలదినోత్సవం సందర్భముగ విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవం ఘనంగా జరిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా అలంకరణతో వ్యవహరించి పాఠశాలలో తోటి విద్యార్థులకు విద్యాబోదన జరిపారు. ఈసందర్భముగ మండల విద్యాదికారి వెంకట్ ముఖ్యఅతిదిగా హజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా విద్యార్థులు తోటి విద్యార్థులకు బోదన చేయడం ద్వారా తమ నిత్యజీవితంలో ఎంతో అనుభూతినిస్తుందని విద్యార్థులకు సూచించారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి విద్యార్థులు ముందుకు రావాలని తెలిపారు. డియోగా మదుప్రియ, యంయిగా శ్రీవల్లి, ప్రదానోపాధ్యాయులుగా నవ్యశ్రీ వ్యవహరించారు. ఈ కార్యక్రమములో ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయు లు బాబుచంద్. ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు మేగ్యా, ఉపాధ్యా యులు శ్రీనివాస్, రవికుమార్, సూర్య, ముజీబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్వకుర్తి ఎమ్మెల్యేను కలిసిన బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి ,కొత్త కుర్మ సత్తయ్య తదితరులు ఉన్నారు

యాచారం, నవంబర్ 18, ప్రభాతవార్త కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిని బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు లిమిటెడ్ వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్యతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వర గౌడ్ తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యేలను కలిసిన కొండాపురం శ్రీశైలం

మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డితో శ్రీశైలం దంపతులు

యాచారం, నవంబర్ 18, ప్రభాతవార్త.. యాచారం మండలం పరిధిలోని నంది వనపర్తి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొండాపురం శ్రీశైలం దంపతులు సోమవారం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీశైల మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ హయాంలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎంత అభివృద్ధి చెందిందన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా మంచి రెడ్డి ఆశీర్వాదం పొందినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

కమ్మ సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు

పాల్గొన్న పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ



మాట్లాడుతున్న పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ, పాల్గొన్న తదితరులు

మేడ్చల్, నవంబరు 18, ప్రభాతవార్త

మేడ్చల్ చెక్‌పోస్టు వద్ద గల గార్డెన్స్‌లో కమ్మ సంఘం వారి ఆధ్వర్యంలో వనభోజనాల కార్యక్రమం జరిగింది. సోమవారం కార్తీకమాసంను పురస్కరించుకుని మేడ్చల్ చెక్‌పోస్టు వద్ద గల గార్డెన్‌లో కమ్మ కుటుంబాల వారు వనబోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ ఎ.గాంధీ పాల్గొన్నారు. కమ్మ కుటుంబాల వారు ఐక్యతగా ఉంటూ సామూహికంగ వనభోజన కార్యక్రమాలు జరుపుకోవటం సంతోషదాయకమని అన్నారు. కమ్మ సంఘం పలువురు కుటుంబ సభ్యులు, పిల్లలు ఆటపాటలతో వనభోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కమ్మ సంఘం అధ్యక్షులు వై.చంద్రశేఖర్, గజ్వెల్ కమ్మ సంఘం అధ్యక్షులు వి.వెంకటేశ్వర్‌రావు, మూసాపేట్ వైస్‌ప్రసిడెంట్ కె.ప్రసాద్‌రావు, స్థానిక కమ్మ సంఘం కమిటీ సభ్యులు వేణు, వీరస్వామి, భాస్కర్, రవీంద్రబాబు, ప్రకాశ్‌రావు, సభ్యులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛన్ రూ. 6 వేలకు పెంచాలి

ఎన్‌పిఆర్‌డి ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున్

సిద్దిపేట అర్బన్, నవంబరు 18, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయవేదిక రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ డిమాండ్ చేశారు. సోమవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్ నిర్వహించిన జిల్లాస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచాలని.. ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. అధికారంలోకి రాగానే పెన్షన్ రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచుతామని సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చాన హామీ 12 నెలలు కావస్తున్న పెన్షన్ మాత్రం పెంచడం లేదన్నారు. ప్రతి నెల సకాలంలో పెన్షన్ చెల్లించకపోవడంతో వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి ఇండియా నూతన జిల్లా అధ్యక్షులుగా జేరిపోతుల నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇంచార్జి అంజనేయులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాగమల్ల శ్రీనివాస్, గూడూరి దుర్గయ్య, కాత్యం బాలకృష్ణ, మేకల అండాలు, యాదగిరి, సైన్యం యాదగిరి, అనిల్, భాను, రెడ్డబోయిన బాలరాజు, మంకినీ లింగం, సాగర్, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

మహా లింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

హుస్నాబాద్ రూరల్, నవంబరు 18, ప్రభాతవార్త : మండలంలోని పందిల్ల గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కొరకు హుస్నాబాద్ పట్టణానికి చెందిన ఓదెల శ్రీనివాస్ (కూకట్‌పల్లి సబ్ కోర్టు జడ్జి) స్నేహితుడు ఉప్పరపల్లి సంపత్(న్యాయవాది) ద్వార సోమవారం 5వేల 1రూపాయి విరాళంగా అందించగా, పందిల్ల గ్రామానికి చెందిన ఉప్పరపల్లి వెంకటయ్యగారి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు సంపత్, రాజవ్వ కళావళి, శ్రీలతలు రూ. 10,116 అందించినట్లు మాజీ సర్పంచ్ తోడేటి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా విరాళం అందిచిన వారి కుటుంబ సభ్యులకు బగవంతుని ఆశీర్వాదం ఎప్పటికీ ఉండాలని వేడుకున్నారు. ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ఆలయ నిర్మాణం కోరకు సహకరించాలని అన్నారు.

పేద ప్రజలు బాగు కోసం సిఎం సహాయనిధి

తలకొండపల్లి, నవంబరు 18, ప్రభాతవార్త రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో ఆయిల్ లక్ష్మమ్మ భర్త పేరు వెంకటయ్య గౌడ్ గతంలో మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేయించుకొని ముఖ్యమంత్రి సహాయనిధి కోసం అప్లై చేసుకోవడం జరిగింది స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గారి సహకారంతో 23,000 మంజురు కావడం జరిగింది అట్టి చెక్కును గ్రామ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సోప్పరి శీను, పబ్బతి వెంకటయ్య, సొప్పరి చిన్న జంగయ్య, వడ్డే శ్రీను, సోప్పరి శ్రీను, ఏ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

తలకొండపల్లి, నవంబరు 18, ప్రభాతవార్త కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని తలకొండపల్లి మండలం పడగల్ గ్రామానికి చెందిన కలకొండ రంగమ్మ వయసు 90 సంవత్సరాలు అనారోగ్యంతో నిన్న రాత్రి మృతి చెందిన విషయం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోగురు ప్రభాకర్ రెడ్డి గారు 3000 రూపాయలు మృతుని కుటుంబానికి దహన సంస్కారాల నిమిత్తం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు జోగు రమేష్ గారు బురిగళ్ళ నరసింహ జోగు రామచంద్రయ్య ఎండి గౌస్ జె విజయ్ కుమార్ కోనాపురం గణేష్ బూరెల యాదయ్య గూడ మహేష్ బురిగళ్ళ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..

తలకొండపల్లి, నవంబరు 18, ప్రభాతవార్త ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సాయంకల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల్ పడకల్ గ్రామానికి చెందిన కలకొండ రంగమ్మ మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని గ్రామ తీళిళీ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల మాజీ జడ్పీటీసీ తీళిళీ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గారు 3000 రూపాయలు మృతుని కుటుంబానికి గ్రామ తీళిళీ పార్టీ నాయకుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తీళిళీ నాయకులు లట్టుపల్లి శ్రీనివాస్ రెడ్డి జల్లాల రమేష్ మాజీ వార్డు నెంబర్ అత్తన పాండు చౌటి విజయ్ కుమార్ చెన్నయ్య పర్వతాల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వెల్జాల్ గ్రామంలో..

తలకొండపల్లి, నవంబరు 18, ప్రభాతవార్త మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయంతలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన వద్దే ఈశ్వర్ నిన్న సాయంత్రం ప్రమాదవశాత్తు వెల్జాల్ సహదేవసముద్రం చెరువులో పడి మృతి చెందాడు విషయం తెలుసుకున్న బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దిలి. శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3,000 మూడు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు యాదయ్య, సుల్తాన్, వెంకటయ్య, నర్సింహా పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను ఇంటింటికి తీసుకెళ్దాం

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు శివప్ప

సిద్దిపేట రూరల్, నవంబరు 18, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను ఇంటింటికి తీసుకెళ్లామని సిద్దిపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు నరకుల శివప్ప అన్నారు. మహారాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన పథకాలను ముమ్మరంగా ప్రచారం చేస్తున్నట్లు గోఖర్ అసెంబ్లీ ఇంచార్జిగా వ్యవహరిస్తున్న శివప్ప తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మహారాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. సిఎం ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందని తెలిపారు. మహారాష్ట్రలోని గోఖర్, నయగాన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నక్కల శ్రీనివాస్‌రెడ్డి ఉన్నట్లు తెలిపారు.

మైనంపల్లిని కలిసిన కాంగ్రెస్ నేతలు



సిద్దిపేట అర్బన్, నవంబరు 18, ప్రభాతవార్త : సిద్దిపేట నియోజకవర్గం లో సీనియర్లు కష్టపడి పార్టీని మరింత పటిష్టం చేయడానికి సైనికుల్లా ముందుకు సాగాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు సూచించినట్లు ఆ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ జి.శ్రీనివాస్ అన్నారు. మైనంపల్లి హన్మంతరావును సోమవారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించినట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న సమగ్ర కులగణనలో ప్రతిఒక్కరూ పాల్గొన విజయవంతం చేయాలని సూచించినట్లు తెలిపారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరూ కష్టపడలని తెలిపినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బట్టి సులోచనరామ్మోహన్, బట్టి సాయిమోహన్, అసీఫ్ తదితరులు ఉన్నారు.

అయిల్‌ఫాం సాగుకు రైతులు ముందుకు రావాలి

కొమురవెల్లి, నవంబరు 18, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఐనాపూర్, తపాస్‌పల్లి గ్రామాలలో సోమవారం మండల వ్యవసాయ అధికారి వెంకట్రావమ్మ, ఏఈవో రూప, అయిల్‌ఫాం ఫీల్డ్ ఆఫీసర్ కీర్తనతో కలిసి అయిల్‌ఫాం సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. పంట పొలాలలో వరికొయ్యలు కాల్చడం వల్ల కలిగే దుష్ప్రభవాలను, వరి కొయ్యలు భూమిలో కలియ దున్నడంపై రైతులకు అవగాహన కల్పించారు. అయిల్ ఫాం పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని కోరారు.

దేవాలయంలో మాలధారణ చేసిన మాజీ సర్పంచ్ జటావత్ రాజు నాయక్

మాలధారణం ..నియమాల తోరణం

నందిగామ నవంబరు 18 ప్రభాతవార్త నందిగామ మండలం అయ్యప్ప స్వామి దేవాల యంలో సోమవారం ఉదయం గురు స్వామి శ్రీశ్రీశ్రీ గిరీష్ నాయర్ ఆధ్వర్యంలో సిడి తండా మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్ తో పాటు లష్కర్ నాయక్, వీరు నాయక్, బిచ్చ నాయక్ పలువురు మాలధారణ చేశారు. అంతకుముందు స్వామి సన్నిధిలో అయ్య ప్పకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజల్లో గురుస్వామి జటావత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

కులగణన సర్వే తప్పులు లేకుండా నమోదు చేయాలి

మాజీ ఎంపీపీ ఎం ప్రియాంక శివశంకర్ గౌడ్

మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ దంపతుల ఇంట్లో సర్వే నిర్వహిస్తున్న అధికారి

నందిగామ నవంబరు 18 ప్రభాత వార్త సమగ్ర ఇంటింటి సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా అధికారులు నమోదు చేయాలని నందిగామ మండల మాజీ ఎంపీపీ ఎం ప్రియాంక శివశంకర్ గౌడ్ దంపతులు అన్నారు. సోమవారం చేగూరులోసమగ్ర ఇంటింటి సర్వేలో భాగంగా తమ ఇంటికి వచ్చిన సర్వే అధికారికి కుల గణనపై పూర్తి సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల్లో అపోహలు నింపుతున్నారని, తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో 50 శాతం పైగా ఉన్న బీసీ, ఎస్సీలకు రాజకీయంగా, విద్యాపరంగా, ఆర్థిక పరంగా, అన్ని విధాలుగా సమన్యాయం చేసే విధంగా ఈ కులగణన ద్వార సామాన్య ప్రజలకు సంబంధించిన ఆర్థిక స్థితిగతులను వారికి రావాల్సిన, కావలసిన పథకాల గురించి బడ్జెట్లో కేటాయించాల్సిన ఆర్థిక వనరుల విషయంలో సరైన సమాచారం అందుతుందని, అందువల్లనే ఈ కులగణన సర్వే చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరు సర్వేకు సహకరించాలని వారు కోరారు.

భూ సేకరణకు రైతులు సహకరించాలి

హుస్నాబాద్ ఆర్‌డివో రామూర్తి

కోహెడ, నవంబరు 18, ప్రభాతవార్త : గౌరవెల్లి ప్రాజెక్టు కెనాల్ కింద భూమి కోల్పోతున్న రైతులు భూ సేకరణకు సహకరించాలని హుస్నాబాద్ ఆర్డీఓ రామూర్తి కోరారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో చెంచెల్‌చెరువుపల్లి, వెంకటేశ్వరపల్లి, సోమవారంపల్లి, తీగలకుంటపల్లి, కాచపూర్ గ్రామాల్లో కెనాల్‌లో భూమి కోల్పోతున్న రైతులతో గ్రామ సభ నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి వివరాలు స్వీకరించి పలు సూచనలు చేశారు. 14 కిలోమీటర్ల పొడవుతో 48 ఎకరాల 16 గుంటల భూమి అవసరం ఉందని భూమి సర్వేకు సహకరించాలన్నారు. బావులు, బోరుబావులు, చెట్లు తదితర వాటికి ప్రత్యేక పరిహారం అందిస్తామన్నారు. భూములు కోల్పోయే రైతులకు మార్కెట్‌రేటు విలువకు మూడింతలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. కోహెడ మండలానికి కెనాల నిర్మాణ ద్వారా 12,490 ఎకరాలకు సాగునీరు అందు తుందన్నారు. కోహెడ గ్రామానికి 3300 ఎకరాలకు సాగునీరు అందుతుం దన్నారు. రైతులు కాల్వ నిర్మాణానికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎసిపి వాసాల సతీష్, ఈఈ రమేష్, ఇంచార్జి ఎంపీవో శోభ, తహశీల్దార్ సురేఖ, డీఈ రేష్మ, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ అభిలాష్, ఆర్ఐ సురేందర్, కార్యదర్శి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, బందేలా బాలకిషన్, వెంకటస్వామి, జగన్‌రెడ్డి, బీమ్‌రెడ్డి, మల్లారెడ్డి,

ఆర్టీసీ కార్మిక సంఘాల పై ఆంక్షలు ఎత్తివేయాలి

నేడు ఇబ్రహింపట్నం ఆర్టీసీ డిపో ఎదుట సిఐటియూ ధర్నా

ఇబ్రహీంపట్నం, నవంబరు 18, ప్రభాతవార్త : ఆర్టీసీ కార్మిక సంఘాల పై ప్రభుత్వంపెట్టిన ఆంక్షలు తక్షణమేఎత్తివేసి, ప్రభుత్వం ఆర్టీసీ సంఘాలను గుర్తించి ఎన్నికలు నిర్వహించాలని సిఐటియూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2019 డిసెంబర్ నుండి ఆర్టీసి కార్మిక సంఘాలపై ఆంక్షలను విధించి ఆర్టీసీలో సంఘాల ప్రమేయం లేకుండా చేసిందన్నారు. ప్రభుత్వంఆర్టీసీలో సంఘాలను గుర్తించి తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సామాజిక భద్రత పథకాలైన పిఎఫ్, ఎస్ఆర్బి ఎస్, ఎస్ బి టి ట్రస్టులకు కార్మికసంఘాల ప్రతినిధుల భాగస్వామ్యంతో బోర్డ్‌ను నియ మించాలని కోరారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల ఉద్యమంపై ఆంక్షలు విధించి ప్రభుత్వాన్ని ప్రశ్నించేవారే లేకుండా చేసి ఆర్టీసీని తమ ఇష్టా రాజ్యంగా నడపడం కోసమే గత ప్రభుత్వం ఈనిర్ణయంతీసుకుందని విమర్శించారు. ఆర్టీసీ ఉద్యోగుల పట్ల డిపో మేనేజర్ నుండి పై స్థాయి అధికారుల వరకు తమ ఇష్టారాజ్యంగా పనిగంటలు, పనిభారాలు విపరీతంగా పెంచి ఉద్యోగులను ఇబ్బందులకుగురిచేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు పూర్తయిన ఇంత వరకు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఆర్టీసీలో నెలకొన్న అనేక సమస్యలు వెంటనే పరిష్కారించాలని నేడు సిఐటియూ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు తెలిఎారు. ఈ కార్యక్రమానికి ఆర్టీసీ కార్మికులతో పాటు అన్నిరంగాలకు చెందిన కార్మికులుపెద్దసంఖ్యలోపాల్గొనివిజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ధైవ చింతన అలవర్చుకోవాలి:ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

జిల్లెడుచౌదరిగూడ,నవంబరు 18,(ప్రభాతవార్త): సమాజంలో ప్రతి ఒక్కరు ధైవచింతన అలవర్చుకోవాలని షాద్‌నగర్ఎమ్మెలేనయ వీర్లపలి శంకర్ అన్నారు.సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ముష్టిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ నవనారసింహాస్వామి దేవాలయ శంఖుస్థాపన మహోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరైయూరు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో దేవాలయాల నిర్మాణం చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. దేవాలయాలు ఉండడం వల్లన ప్రజల్లో భక్తి భావం పెరుగుతుందని తెలిపారు. భక్తి కలిగిన వారు ఇతరులకు హాని చేయరని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బిసి సెల్ తాలుక అద్యక్షుడు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములు, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి,సత్యనారాయణరెడ్డి,అంజనేయులు, రవి, యాదగిరి, నర్సింహులు, గోబ్రియనాయక్, మల్లేష్ ఉన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి వజ్రేశ్ యాదవ్

బాధితుడికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జీ వజ్రేశ్

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 18, ప్రభాత వార్త: పేదలకు సిఎం రిలిఫ్ ఫండ్ వరమని టీ కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంఛార్జీ తోటకూర వజ్రేశ్ యాదవ్ అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడకు చెందిన బాలగోని చిన్న నర్సింహులు గౌడ్‌కు మంజూరైన 60 వేల రూపాయల చెక్కును సోమవారం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత యేడాది కాలంగా ప్రజారంక్షక పాలన అందిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేశ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర లీగల్ సెల్ సభ్యుడు పాలడుగు అమరేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంటు ఈ. కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు సగ్గ శ్రీనివాస్, ఈగ శ్రీశైలం ముదిరాజ్, బద్రీ హేమంత్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏర్ర రాజు, మున్సిపల్ యూత్ ఇంఛార్జీ బద్దం మల్లిఖార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం ఇద్దరు యువకుల దుర్మరణం

కడ్తాల్,నవంబరు 18, ప్రభాతవార్త:రోడ్డుప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. సోమవారం రాత్రి 1:00, గంటకు హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి కడ్తాల్ టోల్ ప్లాజా సమీపంలో కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ఇద్దరు యువకులు సిద్ధిగారి మహేష్, 24 సంవత్సరాలు, తుప్పరి రాజు, 24 సంవత్సరాలు, వృత్తి ప్రయివేటు జాబ్, ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ పై ఫంక్షన్ నిమిత్తం ఆమంగల్ వెళ్లి తిరుగు ప్రయాణంలో వస్తుండగా టోల్ ప్లాజా సమీపంలో ఆగి వున్న లారీని బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న రాజు, మహేష్ అక్కడిక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను శవ పంచనామా నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వారి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు.

మృతిచెందిన కుటుంబానికి ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం

కడ్తాల్ నవంబరు 18, ప్రభాతవార్త: కడ్తాల్ మండల సమీపంలో ఉన్న టోల్ ప్లాజా దగ్గర ఆగి ఉన్న లారీని ఢీకొని తుప్పరి రాజు, సిద్ధిగారి మహేష్ అనే ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. సోమవారం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం వారి మృతదేహాలకు పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి 5000 రూపాయల చొప్పున 10,000/వేల రూపాయల ఆర్థికసాయం అందించారు. గోలిశ్రీనివాస్ రెడ్డి తన అభిమాని తుప్పరి రాజు కుటుంబానికి 10,000 వేలు, మహేష్ కుటుంబానికి 5000రూపాయల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ నాయకులు అంజి మహేష్ శ్రీకాంత్ వెంకటేష్ కృష్ణ శివ నాయకులు పాల్గొన్నారు.

నీటి సౌకర్యం లేక నిరుపయోగంగా మరుగుదొడ్లు

ఖల్తాబాద్,నవంబరు 18 ప్రభాతవార్త; మండలంలోని ప్రభుత్వాఠశాలల్లో నీదదౌల్తిసౌకర్యం లేక మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి.లక్షలు ఖర్చుచేసివిద్యార్థుల సౌకర్యార్థం నిర్మించిన మరుగుదొడ్లు నీటి సౌకర్యం లేకపోవడంతోపాఠశాలల్లోని విద్యార్థినిలు అత్యవసరసమయాల్లో బయటకువెళ్ళడానికి తీవ్రఇబ్బందులు పడుతున్నామన్నారు. మరుగుదొడ్లు ఉన్నాగాని నీటి సౌకర్యం లేకపోవడంతో ఎక్కడికి వెళ్ళాలో తెలియక కొన్ని సంధర్భాలలో బహిరంగా ప్రధేశాలకు వెళ్ళవలసి వస్తుందని,తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినిలు తమ ఆవేదనను వ్యక్తంచేశారు. ఇకనైనా సంబందిత అధికారులు స్పందించి నీటి సౌకర్యం ఏర్పాటు చేసి నిర్మించిన మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా తగుచర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మద్దతు ధర ఇచ్చేందుకే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా

కడ్తాల్ నవంబరు18, ప్రభాత వార్త: రైతన్నలకు మద్దతు ధర ఇచ్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం సింగల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నాయన రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తాలు అన్నారు. సోమవారం ఆమనగల్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో సింగల్ విండోసబ్ సెంటర్ ఆవరణలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, రైతులు,నాయకులతోకలిసిఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దిగుబడిని విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. వరి ధాన్యం క్వింటాలుకు మద్దతు ధర రూ, 2330, కాగా రెండో రకానికి రూ.2300లుగాప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. సన్న రకం వరి ధాన్యం క్వింటాలుకు రైతులకు ప్రోత్సాహకంగా రూ. 500 బోనస్ ఇవ్వనుందని ఇప్పటికీ రైతుల ఖాతాలో బోనస్ జమ అవుతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రైతులకు మద్దతుధర కల్పనకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని రైతులు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి అమ్ము కోవచ్చని సూచించారు. డిసిసిబి డైరెక్టర్ గంపవెంకటేష్‌గుప్తా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏడిఓ, ఏవో శ్రీలత, సింగల్ విండో వైస్ చైర్మన్ దో నాదుల సత్యం, టీ పీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యటి నరసింహ, డిసిసి అధికార ప్రతినిధి గుడురు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు జోగు వీరయ్య, వెంకటయ్య, సేవ్యనాయక్, చేగురి వెంకటేష్, హన్మనాయక్, మాజీ సర్పంచ్ గుడురు లక్ష్మీనరసింహారెడ్డిని, శంకర్, వేణుగోపాల్, శేఖర్ గౌడ్, నరసింహ గౌడ్, చంద్రయ్య, గూడూరు భాస్కర్ రెడ్డి, లయక్ అలీ, జహంగీర్ అలీ, లక్పతి నాయక్, సుమన్ నాయక్, బిక్ష పతి, శంకర్, సత్యం, మలె మల్లేష్ గౌడ్, సత్యం, రామచంద్రయ్య, రామచందర్, రాములు, చేగూరి.రాములు, క్యామ రాజేష్, మహేష్, సి ఈ ఓ దేవేందర్, ఏవో రమేష్, రైతులు పాల్గొన్నారు.

కార్పొరేట్ హెయిర్ సెలూన్‌లకు అనుమతిస్తే ఉద్యమిస్తాం

నాయిబ్రాహ్మణులు సంఘటితం కావాలని పిలుపు,
యువశక్తి సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింహ నాయి

మొయినాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త : నాయిబ్రాహ్మణులు ఎన్నో వందల ఏళ్ళ నుండి గ్రామాల్లో కులవృత్తిగా సేవలందించి క్షౌరవృతే దైవంగా బావించి జీవనం కొనసాగిస్తున్న నాయిబ్రాహ్మణుల వృత్తులపై కొన్ని కార్పోరేట్ శక్తులు కన్నువేసి నాయిబ్రాహ్మణుల నోటికాడి కూడు లాకునే పరిస్థితి వచ్చిందని, మొయినాబాద్ మండలంపై ప్రత్యేకంగా భ్యూటిపార్లర్‌ల పేర్లతో అనుమతులు తీసుకొని నాయిబ్రాహ్మణుల పోట్టకోడుతున్నారని నాంయిబ్రాహ్మనుల సంఘం యువశక్తి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నర్సింహ నాయి అన్నారు, మొయినాబాద్ మండలం అభివృద్ధి చెందుతుండడంతో కార్పోరేట్, హైయిర్ సెలూన్‌ల కన్ను పడిందని, మండలంలోని చిల్కూర్ రెవెన్యూలో భీజాపూర్ రహాదారికి పక్కన ఉన్నటువంటి రత్నదీఫ్ బిల్డింగ్‌లో రెండోవ అంతస్తులో నూతనంగా హైయిర్‌సెలూన్, ప్రారంభిస్తున్నారని తెలిసిందని, గతంలో కూడ ఇలాంటి వాటిని మొయినాబాద్ నుండి తరిమికోట్టామని ఇప్పుడు కూడ నాయిబ్రాహ్మణులంతా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు, తాత,ముత్తాతల నుండి దైవంగా భావించి గ్రామాల్లో సమాజంలో, మంత్రసానుల పేర్లతో మా తల్లులు ఎంతో మందికి ఎలాంటి సూది మందులు లేకుండా కాన్పులు చేసి, ఈ సమాజానికి మేలు చేసిని చరిత్ర కేవలం నాయిబ్రాహ్మణులకు మాత్రమే ఉందని,అన్నారు, ఎన్నో ఏళ్ళు గా క్షౌరవృత్తి పై గ్రామాల్లో సేవ చేస్తు పోట్టపోసుకుంటున్న క్షౌర వృత్తి పై కొన్ని కార్పోరేట్ శక్తులు కన్నువేసాయని, చిల్కూర్ రెవెన్యూలో భీజాపూర్ రహదారి పక్కన కార్పోరేట్ హైయిర్‌సెలూన్ దుఖాణం ప్రారంభించడానికి సిద్ధమౌతున్నట్లు తెలుస్తుందని,మొయినాబాదఖ మండలంలో నాయి బ్రాహ్మ ణులకు తెలియకుండా ఏ గ్రామ పంచాయితీలు కార్పోరేట్ హేయిర్ సెలూన్‌ల దుఖాణాలకు అనుమతులిస్తే యువశక్తి సంఘం చూస్తు ఉరుకోనేది లేదని, ఉద్యమించి ప్రతిఘటిస్తామని హేచ్చరించారు.

ఏ గ్రామం పంచాయితీ కార్పో రేట్ సేలూన్‌లకు అనుమతులు ఇస్తుందో ఆ గ్రామంలో కులవృత్తులు కూడ అనుమతించిన అధికారి వచ్చి చేయాల్సి ఉంటుందని తసమా జాగ్రాత అని అన్నారు, మంగళవారం ఉదయం మొయినాబాద్‌లోమండలంలోని అన్ని గ్రామాలనాయిబ్రహ్మణులు సంఘటితం కావాలని, స్థలం, సమయం వాట్సప్ గ్రుప్‌ల ద్వార తెలియజేస్తామని అవసరమైతే రాష్ట్ర నాయకత్వంతో మాట్లాడి రాష్ట్ర వ్యాప్తంగా కార్పోరేట్ సెలూన్‌లకు అనుమతులు ఇవ్వోదని పోరాడాలని అన్నారు, కార్యాక్రమంలో శ్రీనివాస్, రాజు, మల్లేష్, సుధాకర్ పాల్గొన్నారు,

కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం ప్రారంభించాలి

సిపిఎం చేవెళ్ల డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్ డిమాండ్

షాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త :వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని సీపీఎం చేవెళ్ల డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. సోమవారం షాబాద్ మండల పరిధిలోని సర్దార్‌నగర్ మార్కెట్‌ను సిపిఎం ఆధ్వర్యంలో సందర్శించి, ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు గురించి మార్కెట్ కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... సర్దార్‌నగర్ మార్కెట్‌లో వడ్ల కొనుగోలు ప్రారంభించాలని, రైతులు గత 20రోజుల నుంచి వరి కోతలు కోసి, ధాన్యం అమ్మకోవడానికి ఎదురుచూస్తున్నారన్నారు. రైతులు దళారుల బారిన పడకుండా వెంటనే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. వెంటనే సర్దార్‌నగర్ మార్కెట్‌లో వడ్ల, ఇతర పంటల కొనుగోలు ప్రారంభించాలన్నారు.

ఈ విషయంపై మార్కెట్ కమిటీ కార్యదర్శిని వివరణ కోరగా డీసీఎంఎస్ నుంచి ఎలాంటి అనుమతి రాలేదని చెప్పడం శోచనీయంగా ఉందన్నారు.

మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన సిపిఎం చేవెళ్ల డివిజన్ కన్వీనర్ దేవేందర్

వెంటనే సర్దార్‌నగర్ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతు సమస్యలు తీర్చాలన్నారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో రైతుల తరపున ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సీపీఎం నాయకులు శ్రీనివాస్, నరసింహ ఉన్నారు.

లగచర్ల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్న చూపిస్తున్న నాయకులు

కొడంగల్‌రూరల్, నవంబరు 18, ప్రభాతవార్త: లగచర్ల ఘటన పై జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఆన్లైన్లో, మెయిల్ ద్వారా ఈ రోజు ప్రభుత్వం మరియు పోలీస్‌లపై పిర్యాదు చెయ్యడం జరిగింది. ఫిర్యాదు స్వీకరించికేసునెంబర్ 19141/వి/2024 కేటాయించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, జిల్లా కమిటి సభ్యులు బుస్స చంద్రయ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం, వికారాబాద్ జిల్లా, దుద్యాల మండలంలోని లగచర్ల, పోలేపల్లి, హకీంపేట్,పులిచర్ల గుంట తండా, రోటిబండ తండా గ్రామాలలో ఫార్మా కంపెనీ పేరుతో ప్రభుత్వము 1273.24 ఎకరాల భూమి సేకరణ పేరుతో ప్ర జాభిప్రాయానికి తేది:11.11.2024 రోజు లగచర్ల గ్రామానికి జిల్లా కలెక్టర్ మిగతా అధికారులు వెళ్లిన సందర్భంగా అధికారులపై రైతులు దాడి చేశారని పేరుతో లగచర్ల గ్రామంలో ఆరోజు రాత్రి వందల సంఖ్యలో గ్రామాన్ని పోలీ సులు చుట్టుముట్టి రైతుల ఇండ్లలో అక్రమంగా ప్రవేశించి ఆ ఘటనలో పాల్గొన్న,పాల్గొనని రైతులందరిన్ని అదేరాత్రిఅరెస్టు చేసిన వారందరి పైపోలీస్ స్టేషన్ కు తరలించి పోలీసులు ఆ రైతులను హింసించి కొట్టారని రైతులు చెబుతున్నారు. దాంతోపాటు కొంతమంది పోలీస్ అధికారులు మహిళలపై కూడా చేయి చేసుకున్నారని మహిళలు మీడియా ముందు ఆధారాలతో బయట పెడుతున్నారు. ఆ ప్రయత్నని వెంటనే విరమించుకునే విదంగా జాతీయ మానవ హక్కుల కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరు తున్నాము. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వికారాబాద్ జిల్లా కమిటీ విజ్ఞప్తి. మైనారిటీ హక్కులు జిల్లా అధ్యక్షులు చెంద్రయ్య, లక్ష్మయ్య, అనంతయ్య, జయానంద్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక శక్తి గొప్పదనం గ్రహించాలి

మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి

షాద్‌నగర్, నవంబరు18 (ప్రభాతవార్త) : సమాజంలో ప్రతి పౌరుడు ఆధ్యాత్మిక గొప్పదనాన్ని గ్రహించాలని, అప్పుడే జీవితం ప్రశాంతంగా ఉంటుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్. నవీన్‌కుమార్ రెడ్డి అన్నారు. పట్టణంలోనిజానంపేటలోభవానీమాతఆలయపునర్నిర్మాణానికి సహకరించాలని స్థానిక కౌన్సిలర్ బచ్చలి నరసింహ్మ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, యాదగిరి, మంగ కృష్ణ, సాదిక్, తదితరులు ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డిని ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన రూ.4 లక్షల44 వేల444 రూపాయలను భవానీమాత పునర్నిర్మాణానికి విరాళంగా ప్రకటించారు. కౌన్సిలర్ బచ్చలి నరసింహ్మ మాట్లాడుతూ సమాజంలో బడి, గుడి గొప్పవని ఆ రెండింటికీ తనవంతుగా కృషి చేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డిని ధన్యవాదాలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన మార్కెట్ కమిటీ పాలక వర్గం

నవాబ్‌పేట మండలంలో బాధ్యతలు స్వీకరిస్తున్న కమిటీ పాలక వర్గం

నవాబుపేట నవంబరు 18 ప్రభాతవార్త: మండల వ్యవపాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం సోమవారం కార్యధర్శి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరిచారు. ఈ ఈసందర్భంగా అధికారులు పాలక మండలిని ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గీతాసింగ్, వైస్ చైర్మన్ బల్వంత్‌రెడ్డి, పర్యవేక్షకుడు సాయి, నాయకుడు నాగిరెడ్డి, డైరెక్టర్లు బలరాం, కుమార్, లింగయ్య, వెంకటేశం, నర్సింహారెడ్డి, పార్వతమ్మ,అంజనేయులు,మహేందర్‌రెడ్డి, పాల్గొన్నారు

వేదపాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తా

జగద్గురు చంద్రశేఖర శివచార్యకు విరాళాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్,నవంబరు 18 (ప్రభాతవార్త) : రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం కిషన్‌నగర్ గ్రామ శివారులో ఉన్న వేద పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సందర్శించారు.ఈ సందర్భంగా కాశీవేద పాంశాలలో కాశీ జగద్గురు చంద్రశేఖర శివచార్య ఆశీస్సులు తీసుకున్నారు. ఒక సంవత్సరం పాటు 50 సోమవారాలు అర్చన చేసేందుకు రూ.2500 చొప్పున రూ.1 లక్ష 25 వేల రూపాయలను ఎమ్మెల్యే జగద్గురు చంద్రశేఖర శివచార్యకు అందజేశారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గ నూరువిశాలవిశ్వం దంపతులు, వేద పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు అగ్గ నూరు బసవేశ్వర్, భువనేశ్వర్,కాశీనాథ్, అర్చకులు సంగయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ ఎంపీటీసీ కట్టా వెంకటేష్ గౌడ్,అగ్గనూరునందు,ఆకులవీరేశం,తుపాకులశేఖర్,మాణిక్యం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కొడంగల్,నవంబరు18,ప్రభాతవార్త ; కొడంగల్ మండలం చిట్లపల్లి టోల్‌గేట్ సమీపంలో రోడ్డు ప్రమాదంలయువకుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.కొడంగల్ ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం దౌల్తాబాద్ మండలంకు చెందిన బొక్క సురేష్ వయస్సు(17) అతని స్నేహితులు అలీ,మహేందర్‌తో కలిసి ఆదివారం కొడంగల్ పట్టణంలో జరిగిన సదర్ ఉత్సవాలలో పాల్గొనేందుకు వచ్చి తిరుగుప్రయాణంలో రాత్రిసొంతగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా చిట్లపల్లి టోల్‌గేట్ సమీపంలో లారీని వెనక నుండి ఢీకొట్టడంతో ప్రమాదం జరిగిందన్నారు.ఈ ప్రమాదంలో తీవ్రగాయాలైన సేరేష్‌ను మేరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మన్నెగూడ దగ్గర మృతి చెందడం జరిగిందని తెలిపారు.మిగతా ఇద్దరు స్నేహితులకు కూడా గాయాలు కావడంతో చికిత్సకోసం హైదరాబాద్‌కు తరలించారు.ఈ సంఘటనపై మృతుడు తల్లి వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

గండిమైసమ్మ దేవాలయంలో ఘనంగా శతచండిహోమం, ప్రత్యేక పూజలు

గండి మైసమ్మ దేవాలయంలో శతచండీ హోమం, ప్రత్యేక పూజలు

కడ్తాల్,నవంబరు 28,ప్రభాతవార్త: మైసిగండిమైసమ్మ తల్లి బ్రహ్మోత్సవాలుఅంగరంగా వైభవంగాకొనసాగుతున్నాయి.ప్రతిఏటా కార్తీక మాసంలో నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా అమ్మవారిని ఉదయం సుప్రభాత సేవలతో మేల్కొల్పిఆలయ అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయఅర్చకులు వేదమంత్రోచ్చరణల నడుమ విశేషపూజలు, అమ్మ వారికి బోనాలు,బండ్లుతిప్పుట, శతచండీ హోమంకార్యక్రమాన్నినియమ నిష్టలతో, భక్తిశ్రద్ధలతోగావించారు. శతచండీహోమం కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనిచండీహోమంలో పాల్గొన్నారు. శోభయమానంగా అమ్మవారిని అలంకరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించు కుంటు న్నారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ శిరోలివంతునాయక్, ఈఓ స్నేహలత, తహసీల్దార్ జ్యోతి, టీ పీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, పద్మశ్రీ, ట్రస్ట్‌సభ్యులు రామావత్‌భాస్కర్, అరుణ్,యాటనరసింహ, ఆలయ ఉప ప్రధానఅర్చకులు మాదరం యాదగిరి, ఆనంద్, భానుప్రకాష్, అమూల్య పాటి, చంద్రయ్య, రాములు, కృష్ణ,శ్రీనివాస్,భక్తులు పాల్గొన్నారు.

శివాలయంలో జరిగిన సామూహిక యజ్ఞాలు

కడ్మూరు శివాలయంలో సామూహిక యజ్ఞాలు జరుగుతున్న దృశ్యం

పూడూరు, నవంబరు 18, ప్రభాతవార్త ; పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు గ్రామ శివాలయంలో శుక్రవారం సామూహిక యజ్ఞాలతోపాటు పలు కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.మూడు రోజులపాటు జరిగే కార్య్ర కమాల్లో భాగంగా రెండవరోజు వేధపండితులు శివానందం, శివ ,సంపత్‌కుమార్,ప్రవీణ్‌కుమార్,రాజులఅధ్వర్యంలోయజ్ఞాలు నిర్వహించారు. మధ్యాహ్నం సమయంలో శ్రీ సద్గురు శంకరమ్మ వారి ఆశ్రమ సత్సంగ మండలి అధ్వర్యంలో కేసారం, కొమరబండ, నాగర్‌గూడ,రేగడి దోస్వాడ,కడ్మూరు,మిట్టకంకల్‌గ్రామలభజనమండలీలు పాల్